ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 21-11-2025 పేజీలు : 8



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతులకు ప్రజానీకానికి సంబంధించిన చెండ్లల్ల దారి నుండి గోదావరీ వరకు వేస్తున్న సీసీ రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు జేబు నింపుకోడానికే చేస్తున్నారా అనే విధంగా సిసి రోడ్డు వేస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.రైతులు చేనులకు అనుగుణంగా నూతనంగా మంజూరైన సిసి రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా వేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికే చేసిన రోడ్లు క్యూరింగ్ లేకపోవడం అదే కాకుండా దారి వెంబడి కంకర కుప్పలు ఇసుక డంప్ చేయడం వల్ల రాకపోకలకు ఇబ్బంది తలెత్తుతున్నాయని రైతులు ఆవేదన చేస్తున్నారు.

- నిబంధనలకు తూట్లు
- అధికారుల పర్యవేక్షణ లేకపోయే



# నాణ్యత లేని సీసీ రోడ్లు



5 లో..

---

కేంద్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో

## లబ్ధిదారులకు అందాలి

- అన్నిశాఖల అధికారులు అంకితభావంతో పని చేయాలి
- మహబూబాబాద్ ఎంపీ అండ్ దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్
- దిశా సమావేశానికి హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

5 లో..





---

## స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

8 లో..




---



మహిళలు ఆర్థిక అభివృద్ధికే

## డెయిరీ ఏర్పాటు

పరకాల ఎమ్మెల్యే రేవూరి

4

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**- వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్**

**వెంకటాపురం,నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ వాడబలిజ కుల సభ్యులకుపిలుపునిచ్చారు.గురువారంములుగుజిల్లా,వెంకటాపురం మండలంలో ఆ సంఘం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాంతంలో విజయవంతగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకల్లా తమ తమ ప్రాంతాలలో వాడబలిజ సేవా సంఘం జెండాలను ఎగురవేయాలని రాష్ట్ర కమిటీ సూచిస్తున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లా మండల గ్రామాలలో జెండాలు ఎగురవేసి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు.అదేవిధంగా వాడ బలిజలు ఐక్యంగా



ఉండి ప్రభుత్వ పరమైన హక్కులు సాధించుకోవడంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వాడబలిజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు తోట మల్లికార్జున్ రావు,మండల నాయకులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ పై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రభుత్వ ఉద్యోగి పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకునేనా

**ఆ ఉద్యోగిపై ఉద్యోగ తొలగింపు చర్యలు అమలు అవుతాయా**

**పోలీస్ శాఖ ప్రతిష్టను రోడ్డుకు ఈడ్చే విధంగా తప్పుడు పేపర్ ప్రకటన చేసిన ఆ ఉద్యోగి ఎవరు**

**నర్సంపేట డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆ ఉద్యోగి ఎవరు**

**చెన్నారావుపేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** నర్సంపేట డివిజన్ లోని పోలీస్ స్టేషన్ లో సివిల్ తగాదాల్లో ఎస్సై జోక్యం చేసుకొని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరి మధ్య తగాదాలో ఉన్న 38 గుంటల భూమి వారసత్వంగా వస్తుందంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగి కాస్తులో ఉన్నాడంటూ ఇద్దరిలో ఒకరితో ముడుపులు ముట్టడంతో ఓ ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి ఖాళీ చేయించి ఇద్దరిలో ఒకరైన ఆ వ్యక్తిని భూమిలో ఉంచాడంటూ నవంబర్ 16 ఆదివారం రోజున వరంగల్ క్రైమ్ కి సంబంధించిన ఓ దినపత్రికలో ప్రభుత్వ ఉద్యోగి తప్పుడు పేపర్ ప్రకటన ఇవ్వడంతో పోలీస్ శాఖ ప్రతిష్టను దెబ్బతీయటమే లక్ష్యంగా చేసుకొని వ్యవస్థ పై నిరాధారమైన పత్రిక ప్రకటనలు ఇస్తున్న ప్రభుత్వ ఉద్యోగి వ్యవహారం సర్వీస్ చట్టాల ఉల్లంఘనగా నిరాదించబడుతుందా..! సాధారణంగా క్రమశిక్షణ చర్యలకు భిన్నంగా ప్రభుత్వ ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగించడం అనే కారణంతో ఆ ప్రభుత్వ ఉద్యోగి ని ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించే అవకాశం ఉన్నత అధికారులకు ఉంటుంది మరి ఒక చట్టం పైనే తప్పుడు ఆరోపాలను చేస్తూ..! తిరుగుతున్న ప్రభుత్వ ఉద్యోగి పై జిల్లా కలెక్టర్ తీసుకునే చర్యల పట్ల ఇంటి బాట పట్టనున్నాడా..!

తప్పుడు వాదనలకు సహాయం చేస్తూ ఆ ఉద్యోగి వెంట తిరుగుతున్న వ్యక్తులపై ఎలాంటి వేటు పడనుందో వేచి చూడాల్సిందే..!

ఏది ఏమైనా వ్యవస్థనే తప్పుడు దోవ పట్టించే వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగిగా అనర్హులే మరల ఇలాంటివి పునరావతం కాకుండా ఆ ఉద్యోగిని విధుల నుండి రిమూవ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్త గా ఎదగాలి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**భిన్న పరిశ్రమ ల ఏర్పాటు కావాలి ఉత్పత్తి చేయండి మార్కెటింగ్ కి సహకరిస్తాం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 ం(ప్రజాజ్యోతి) :** ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ (పీఎం ఎఫ్ఎంఈ) పథకం కింద ఫుడ్ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు స్వయం సహాయక సంఘాల సభ్యులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాను రాష్ట్ర స్థాయిలో ఆదర్శ జిల్లాగా మార్చేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధికరణ పథకం పైన ఏపీఎం, సిసి, మండల సమాఖ్య పాలకవర్గం, జీవనోపాదుల కమిటీ సభ్యులకు గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం మనకు కావలిసినవి ఎక్కడో తయారు చేసిన వాటిని కొనడం కంటే స్థానికంగా తయారు చేసినవి అందులోను మహిళా సంఘాల సభ్యుల నుండి వచ్చే ఉత్పత్తుల మీద ప్రజలకు ఎక్కువ నమ్మకం ఉంటుందన్నారు. ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ లో ఉన్న ఎస్ హెచ్ జి మహిళలకు మూల ధనం చిన్న పరికరాలు కొనుగోలుకు 40,000 వరకు సీడ్ క్యాపిటల్ ఇవ్వడానికి ఈ సంవత్సరం 400 ఎస్ హెచ్ జి మహిళలకు లక్ష్యం ఉందని, కానీ ఇంకా ఎక్కువ ఏర్పాటు అయ్యేలా స్వయం సహాయక సభ్యులు ముందుకు రావాలన్నారు. అలాగే వ్యక్తిగతంగా ఆహార పరిశ్రమలు 200 వరకు లక్ష్యం ఉందని, ఇంకా ఎక్కువ చెయ్యాలని, వివిధ రకాల ఉత్పత్తులు నాణ్యమైనవి ఉత్పత్తి చేస్తే



మార్కెటింగ్ కల్పిస్తామని పరిశ్రమలు వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకుంటే ప్రాజెక్ట్ వ్యయం లో 35 శాతం సబ్సిడీ, 10.00 లక్షల వరకు ప్రాజెక్ట్ వ్యయంపై రుణ అనుసంధాన రాయితీ ఉంటుందని జిల్లాలో వివిధ రకాల నాణ్యమైన ఉత్పత్తులు మిల్లెట్ బిస్కెట్స్, స్వీట్, పసుపు, కారం, మసాలాలు,చేపలు, మీట్ , సంబంధించి ఆహార ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలను స్థాపించి ఉత్పత్తి చేసాక వాటి మార్కెటింగ్ కి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో ఎస్ హెచ్ జి సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులు అమ్ముకోవడానికి మహిళా మార్ట్ కూడా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వసంత, జిఎం డిఐసి, అడిషనల్ డిఆర్డిఓ నోరుద్దీన్, సెర్ఫ్ పిఎం ఉమాపతి , కెపిఎంజి టీం శ్రీరామ్, నవీన్, ఇక్రిశాట్ రీజినల్ కో.ఆర్డినేటర్ శ్రీనివాస్, సెర్ఫ్ జిల్లా సిబ్బంది, సీబీఓ లీడర్స్, ఎఫ్ పి సి సభ్యులు పాల్గొన్నారు.

# వీసీకే విద్యార్థి కమిటీ ఎన్నిక

**చిట్యాల( ప్రజా జ్యోతి ) నవంబర్ 20:** వి సి కె వరంగల్



హనుమకొండ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి శనగరపు మహేష్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థి విభాగం కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విసికే విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు సమస్యల కోసం పోరాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసే వరకు విద్యార్థులు ఉద్యమించాలని అనిల్ కుమార్ అన్నారు. కమిటీ ప్రెసిడెంట్ గా కనకం హితేష్ వైస్ ప్రెసిడెంట్ కుర్రి వివేక్ తేజ ప్రధాన కార్యదర్శిగా తోట అభినయ్ విద్యార్థి విభాగం నాయకులుగా జనగాం కృష్ణ తేజ దేవుళ్ళ శివ, లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా నిరంతరం పోరాడుతామని వి సీ కే నాయకత్వానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వినయ్ తేజ అనిల్ సాయి ప్రకాష్ లవన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



**చెన్నారావుపేట నవంబర్ 20 ( ప్రజా జ్యోతి):** చేన్నరావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సమావేశం ఉప్పరపల్లి, లింగాపురం గ్రామాల ఇంచార్జ్ సాధు నర్సింగరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి,చెన్నారావుపేట, అక్కల్ చెడ. గ్రామాల ఇన్చార్జి నర్మెట యాదగిరి పాల్గొని కన్వీనర్ కో కన్వీనర్ చిలపాక ప్రవీణ్ మేకల ప్రవీణ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గూడెల్లి రవి చిలపాక అజయ్ వివేక్ రాకేష్ మేకల చందు నమ్మిండ్ల శ్యాం చిలపాక వంశీ చిలపాక అభినంద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన- గంగం

నర్మెట్ట మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు, విశ్రాంత ఉపాధ్యాయులు వైద్యం జగన్నాధం సతీమణి వైద్యం శశిరేఖ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజు తుది శ్వాస విడిచిన విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహా రెడ్డి వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి. బైరగోని సురేందర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పండ్ల బాల్ నర్సయ్య, బర్రె భూపాల్ రెడ్డి, గంగం రాజిరెడ్డి, గంగం సుధాకర్ రెడ్డి, గంగం ప్రభాకర్ రెడ్డి, బర్రె గోపాల్ రెడ్డి, కుర్రి సత్యనారాయణ, వైద్యం సుధాకర్, వైద్యం భూమయ్య, సన్నపురి కృష్ణమూర్తి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణకు కృషి

**-కలెక్టరేట్ లో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు-మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**-పిల్లలకు బహుమతులు అందచేసిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**




హనుమకొండ 20 నవంబర్ (ప్రజాజ్యోతి): బాలలు దేశ సంపదని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని 14 నవంబర్ బాలల దినోత్సవం పురస్కరించుకొని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం (మిషన్ వాత్సల్య) ఆధ్వర్యంలో జిల్లాలో వారం రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాలు గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖల స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాలలు దేశ సంపదని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని, బాలల కోసం ఐక్యరాజ్య సమితి సభ్యదేశాలతో పాటు భారత దేశం కూడా బాలల హక్కుల ఒడంబడికను ఆమోదించి దేశంలో బాలల హక్కుల కోసం కృషి చేస్తుందని, జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు, ప్రధానమైనవని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పాఠశాల కళాశాలలో బాలల హక్కుల గురించి సైబర్ మోసాలు, ఆన్లైన్ లైంగిక వేధింపులు మరియు బాల్య వివాహ దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ బాలల సంరక్షణ కేంద్రాల పిల్లలు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి, మరియు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతి ప్రదానోత్సవం చేయడం జరిగింది. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, కజాంపురం దామోదర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, సిడిపివోలు ఎం విశ్వజ, సిహెచ్ అవంతి, స్వరూప, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ వివిధ విభాగాలవారు వి వెంకట్రాం , ఈవో సింధు రాణి,ఎఫ్ఆర్వో రవి కృష్ణ, కళ్యాణి, బాల సదనం సూపరింటెండెంట్ కళ్యాణి, శ్రీనివాసులు సునిత, సుజాత, సీత, విజయ్ కుమార్, శివ ప్రసాద్, కౌన్సిలర్ రజిత, రమేష్, రాజ్యలక్ష్మి, తేజశ్విని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సఖి వన్ స్టాప్ సెంటర్, మహిళా సాధికారత కేంద్రం,వివిధ స్వచ్ఛంద సంస్థల బాలల సంరక్షణ కేంద్రాల విద్యార్థిని విద్యార్థులు, యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఎల్లవేళలా ప్రభుత్వం అండగా ఉండాలి

**తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ డిమాండ్**



ఎల్కతుర్తి నవంబర్ 20 (ప్రజా జ్యోతి): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ ను హనుమకొండ జిల్లాలోని రైతు సంఘం నాయకులతో కలిసి గురువారం ఎల్కతుర్తి లోని ఐకెపి సెంటర్ ను రైతు సంఘం నాయకులు సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సంఘం నాయకులు రైతులతో కలిసి మాట్లాడారు రైతుల యొక్క కష్టాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి మార్కెట్లో వడ్ల కాంటాలు నడుస్తలేవని విషయం తెలుసుకున్న తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ, గత రెండు రోజుల నుండి వడ్లను తీసుకువచ్చిన రైతులకు అధికారులు ఇప్పటివరకు కూడా కాంట వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు. గత 15 రోజుల క్రితం మొంతా తుఫాన్ తో రైతులు ఆగమైపోయారని రైతులకు పూర్తిగా పంట నష్టం భారీగా జరిగిందని రైతు పక్షాన తెలిపారు రానున్న రోజులు రెండు మూడు రోజులలో మరో తుఫాన్ ప్రభావం మన తెలంగాణపై ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు గత తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టం జరిగింది అది మరవక ముందే ముందు తుఫాన్ హెచ్చరిక ఉన్నందువలన రైతు సోదరులను ప్రభుత్వం వెంటనే జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాల్సిందిగా రైతుల పక్షాన రైతు రక్షణ సమితి నాయకులు భాస్కర్ కోరడం జరుగుతుంది రైతు కన్నీరు పెడితే ప్రభుత్వానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు ప్రజా ప్రభుత్వం మని చెబుతున్న ప్రభుత్వం ప్రజల పక్షాన రైతుల పక్షాన చేరి రైతులను రైతు పండించిన పంటకు సకాలంలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వడ్లకు రావలసిన సొమ్ము బోనస్ తో సహా రైతులకు అందజేయాలని కోరారు సీసీఐ ద్వారా వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు చేయాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుకిన సంతాజికి రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు,రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా ప్రభుత్వం చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్, చౌల రామారావు,లక్కర్స్ మధుకర్,జిల్లా సలహాదారుడు సుకినే సుధాకర్,మండల ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని-వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




హనుమకొండ 20 నవంబర్ (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-జిల్లా వైద్య అధికారి డాక్టర్ రజిత**

**తంగళ్ళపల్లి నవంబర్ 20: (ప్రజాజ్యోతి):** విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత సూచించారు. గురువారం తంగళ్ళపల్లి మండలంలోని తెలంగాణ మైనారిటీ బాలికల హాస్టల్, ట్రైబల్ బాలికల హాస్టల్లను సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా రుతుస్రావ (మెన్సువల్) పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తినే ముందు, బాత్రూమ్ బయటకు వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. చలి ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యం కాపాడుకునేందుకు ఉన్ని దుస్తులు ధరించాలని కూడా సూచించారు. అదనంగా, హాస్టల్ వంటశాలని పరిశీలించిన డాక్టర్ రజిత ఆహార పదార్థాల నిల్వ విధానం, వంట చేసే ప్రదేశం పరిశుభ్రత, ఆహారాన్ని తయారు చేసే సిబ్బందిని పరిశీలించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కాళ్ళు, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, చేతి వేళ గోర్లు చిన్నగా కత్తిరించుకోవడం, తల వెంట్రుకలు రాలకుండా కాప్ (టోపీ) ధరించడం, చేతులకు గ్లౌజులు, కాళ్లకు సాక్స్ ధరించడం వంటి సూచనలు చేశారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణకై చేపట్టిన చర్యల్లో భాగంగా, మత్తు పదార్థాల వినియోగించే వారితో పాటు, వీటిని విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు, అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని తెలిపే విధంగా డ్రగ్స్ కంట్రోల్ టీం అధ్వర్యంలో సే నో టూ డ్రగ్స్ నినాదంతో రూపొందించిన ప్రచార గొడ పత్రికలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం అధికారులతో కలసి కమిషనరేట్ కార్యాలయములో అవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో యువత భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని, యువత భవితవ్యాన్ని కాపాడుకోవడం మనందరి ప్రధాన కర్తవ్యమని, మత్తు పదార్థాల నియంత్రణలో ప్రజలు సైతం పరోక్షంగా తమ వంతు సహకారాన్ని అందించాల్సి వుంటుందని. ఇందుకోసం ఎవరైన మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాలకు పాల్పడితే తక్షణమే 8712584473, 8712685299 నంబర్లకు సమచారం అందించి డ్రగ్స్ రహిత సమాజంకై మీరు భాగస్వాములు కావాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిపిపి రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, ఆర్.ఐ శివకేశవులు, ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఆర్.ఎస్.ఐలు పూర్ణచందర్ రెడ్డి, మనోజ్ రెడ్డి,నాగరాజు, ర్యాపిడో సంస్థ ప్రతినిధులు దర్గారావు,సందీప్ పాల్గోన్నారు.

# మహిళలు ఆర్థిక అభివృద్ధికే డెయిరీ ఏర్పాటు

**పరకాల ఎమ్మెల్యే రేవూరి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** గురువారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల మహిళా పాల డైరీపై అధికారులు మరియు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ కార్యవర్గ సభ్యులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కార్యవర్గ సభ్యులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదని,మహిళల ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని అన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు.పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు.డైరీలో సభ్యుల సంఖ్య పెరిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

# పార్వతీదేవి ప్రీతికరంగా గౌరీ నక్తవ్రతం రుద్రేశ్వరుని దర్శించిన శంభాల మూవీ బృందం



**హనుమకొండ 20 నవంబర్ (ప్రజాజ్యోతి):** వేయిస్తంభాల రుద్రేశ్వరా ఆలయంలో గురువారం గౌరీ నత్త వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్య కార్యక్రమాలు, రుద్రాభిషేకం అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి "ఓం గౌరే నమః" అంటూ కుంకుమార్చన చేశారు. నాట్యమండపంలో 51 కిలోల పసుపుతో మహాగౌరీ అలంకారం చేయగా, అర్చకులు గణపతి పూజ, గౌరీ పూజ, శ్రీ సూక్తం, గౌరీ అష్టోత్తరాలతో శాస్త్రోక్త పూజలు నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణ, భజనలతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది.సినీ నటుడు ఆది సాయికుమార్ 'శంభాల' మూవీ బృందంతో కలిసి దర్శించుకుని, "గౌరీ వ్రతంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం" అని తెలిపారు.కార్తీక నియమాలు పాటించి గౌరీ వ్రతం చేయడం ఫలదాయకమని పురాణోక్తి. మహిళలు ఒడిబాల బియ్యం, కుడుకలు సమర్పించి వ్రతాన్నిముగించారు.వేదపండితులు గంగు ఉపేందర్ శర్మ, మణికంఠ, ప్రణవ్ వైదిక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ పర్యవేక్షించారు.

# ట్రాక్టర్ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్



**ఏటూర్ నాగారం నవంబర్ 20 ప్రజా జ్యోతి :** ట్రాక్టర్ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఏటూర్ నాగారం ఏ ఎస్పీ శివ%శీ% ఉపాధ్యాయ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఏటూరు నాగారం గ్రామానికి చెందిన దొడ్డ సాంబయ్య తన యొక్క ట్రాక్టర్ ని అమ్మ హాస్పిటల్ పక్కన కంకర వద్ద పార్కు చేసి ఉంచగా గుర్తు తెలియని దొంగలు అట్టి ట్రాక్టర్ ట్రాలీని దొంగతనం చేసుకొని పోయినారు. అతని ఫిర్యాదు మేరకు ఏటూరునాగారం పోలీసులు కేసు నమోదు చేసినారు. ములుగు జిల్లా ఎస్పీ డా. శ్రీ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం అడిషనల్ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో రెండు బృంధాలుగా ఏర్పడి విచారణ కొనసాగిస్తుండగా ఏటూరు నాగారం సి ఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సైలు రాజ్ కుమార్ నరేష్ లు ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి ట్రాక్టర్ పై వస్తూ పోలీసు వారిని చూసి ట్రాక్టర్ ని పక్కకు ఆపి పరిగెత్తుతుడగా అనుమానంతో ఆ వ్యక్తిని పట్టుకొని పక్కనే ఉన్న ట్రాక్టర్ నీ పరిశీలించి చూడగా అది ఈ అక్టోబర్ లో ఏటూరునాగారంలో దొంగ తనం అయిన ట్రాక్టర్ నెంబర్ %యీ 25 జ% 3624 ట్రాలీ నెంబర్ %ూా 26ాూ% 9071 గా గుర్తించడం జరిగింది. అట్టి వ్యక్తిని విచారించగా అతని పేరు పుప్పాల సాయి ప్రకాష్ వెంకటేశ్వరరావు, కులం కాపు, వృత్తి :-ట్రాక్టర్ మెకానిక్, భూపాలపట్నం, బీజాపూర్ జిల్లా చత్తీస్గడ్ అని అతను అతని స్నేహితుడు యాలం గణపతి ఏటూరు నాగారం వచ్చి ఏటూరు నాగారం లోని అమ్మ హస్పటల్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పెట్టి ఉంచిన దొడ్డ సాంబయ్య టాక్టర్ ట్రాలీ దొంగిలించారని ఇన్ని రోజులు ఈ ట్రాక్టర్ ని వారి ఊరికి తీసుకెళ్లి పొలం వద్ద ఉంచానని వరంగల్ తీసుకెళ్లి అమ్ముదాం అనుకొని వెళ్తుంటే పోలీసు వారు పట్టుకున్నారని నేరం ఒప్పుకున్నారు. దానితోపాటు ఆ ఇద్దరు నిందితులు 2024లో చిన్నబోయినపల్లిలోని గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ని కూడా దొంగిలించారని అధి ప్రస్తుతం యాలమ్ గణపతి దగ్గర ఉంధనీ తెలిపాడు. ఆ తరువాత ఆ వ్యక్తి ని స్వాదీనపర్చుకున్న ట్రాక్టర్ తో సహా రిమాండ్ నిమిత్తం పోలీస్ స్టేషన్కు తీసుకురావడమైనది. ఈ కేసును చేదించిన సి ఐ అనుముల శ్రీనివాస్, ఎస్ ఐ లు రాజ్ కుమార్, నరేష్ హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుల్ లు గోపి, చంద్రమోహన్, హరీష్ లను ఏటూరునాగారం అడిషనల్ ఎస్పీ శ్రీ శివమ్ ఉపాధ్యాయ అభినందించారు.

# భద్రకాళి అమ్మవారి దర్శనం సర్వ శుభాలకు ఆరంభం

**అర్జన శంభాల చిత్రం యూనిట్ అమ్మవారిని పూజలో**



**హనుమకొండ20 నవంబర్ (ప్రజాజ్యోతి):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని గురువారం ఉదయం ప్రముఖ తెలుగు సినీ హీరో ఆది సాయికుమార్, అర్జన శంభాల చిత్రం యూనిట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం స్నపన మండపంలో భద్రకాళి శేషు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త శ్రీ తొనుపునూరివీరన్నతదితరులుదేవస్థానాన్నిసందర్శించారు.వికలాంగులకు గురువారం ఉదయం కీ?శే? వేముల అనసూయ కుమారులు వేముల రాంచంద్రం, శ్రీనివాసులు, దేవస్థాన ధర్మకర్త శ్రీ కటకం రాములు ఒక వీల్ చైర్ దేవాలయ కార్య నిర్వహణాధికారి రామల సునీత సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, శ్రీ జారతి వెంకటేశ్వర్లు తదితరులున్నారు. అని శ్రీ భద్రకాళి దేవస్థానం వరంగల్ సహాయ కమీషనర్కార్యనిర్వహణాధికారిజిరామల సునీత తెలియచేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి

- అన్నిశాఖల అధికారులు అంకితభావంతో పని చేయాలి
- మహబూబాబాద్ ఎంపీ అండ్ దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్
- దిశా సమావేశానికి హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అండ్ దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ సమావేశం పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర,దిశ కమిటి మెంబర్ పూర్ణ చందర్, జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ దిశా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు.జిల్లాలో పని చేస్తున్న అన్నిశాఖల అధికారులు అంకితభావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ములుగు జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు అంచనాలు తయారుచేసి సమర్పించిన పక్షంలో కేంద్రం నుండి నిధులు తేవడానికి సహకరిస్తానని అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పని చేయడం అదృష్టంగా భావించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాప్రకారం ప్రజల ప్రయోజనార్థం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కోల్డ్ స్టోరేజ్,గోదాం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. చేపపిల్లల పెంపకంపై జిల్లా లోని 67 మత్స్య సహకార సంఘాలకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో కావాల్సిన చెక్ డ్యాముల ప్రతివాదనలు పంపించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.నేషనల్ హైవే 163 జంగాలపల్లి నుండి పస్ర ఫోర్ లైన్ పనులు ప్రారంభించాలని,జలగలంచ, కృష్ణాపురం,టేకులగూడెం బ్రిడ్జిల నిర్మాణం ప్రపోజల్స్ సమర్పించాలన్నారు.ఉపాధి హామీ పనులను సమర్థ వంతంగా అమలుచేయాలని సూచించారు.భూభారతి దరఖాస్తుల పరిశీలనలో రాష్ట్రంలో జిల్లాను 3వస్థానం లో నిలిపినందుకు జిల్లా యంత్రాంగాన్ని ఈసందర్భంగా అభినందించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో జిల్లాను నాల్గవ స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్, సంబంధితాధికారుల కృషిని అభినందించారు.ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారుల సాంకేతిక సమస్యలను అధిగమించి పనులను జాప్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు.విద్యుత్ అధికారులు తమ సిబ్బందిని ప్రతి గ్రామంలోని సమస్యపై ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని,క్షేత్రస్థాయి.సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఆర్అండ్ బికి సంబంధించి పనులను టెండర్ పూర్తిచేసి పనులు మొదలయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో తండాలకు అవసరమైన చోట ప్రజలకు ఇబ్బందులకు గురికాకుండా చిన్నచిన్న రిపేర్లు ఉంటే అత్యవసర పనులకు వాటిని సరిచేసి పనులను పూర్తి చేయాలని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నియోజకవర్గంలో పలు సమస్యలను దిశ కమిటీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతం లోని ప్రజలకు వివరించాలని అన్నారు.జిల్లాలో కొత్త అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో ములుగు ఆర్డీఓ వెంకటేష్,డిఆర్డీఓ శ్రీనివాస్ రావు, ములుగు డిఎస్పీ రవీందర్,సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని సీసీ రోడ్లు - నిబంధనలకు తూట్లు

**అధికారుల పర్యవేక్షణ లేకపోయే**







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతులకు ప్రజానీకానికి సంబంధించిన చెండ్లల్ల దారి నుండి గోదావరీ వరకు వేస్తున్న సీసీ రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు జేబు నింపుకోడానికే చేస్తున్నారా అనే విధంగా సిసి రోడ్డు వేస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.రైతులు చేనులకు అనుగుణంగా నూతనంగా మంజూరైన సిసి రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా వేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికే చేసిన రోడ్లు క్యూరింగ్ లేకపోవడం అదే కాకుండా దారి వెంబడి కంకర కుప్పలు ఇసుక డంప్ చేయడం వల్ల రాకపోకలకు ఇబ్బంది తలెత్తుతున్నాయని రైతులు ఆవేదన చేస్తున్నారు. నెల రోజులు గడుస్తున్నా పట్టింపు లేకపోవడం ఏంటని చేస్తున్న రోడ్లకు సైడ్ కు ఇరువైపులా కనీసం మట్టి పోయకపోవడం చేనులో ఉన్న మట్టిని రోడ్డుకు ఇరువైపులా లెవెల్ చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న గుద్దదారిపై చర్యలు తీసుకోవాలని రైతులు వాపోతున్నారు.

# భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్
- దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించ బడిందని,రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్, తెలంగాణ ప్రజాసేవ వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ కోరారు.ములుగు జిల్లా కేంద్రంలో దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ప్రజా సంఘాల చైర్మన్ ముంజాల భిక్షపతి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ.. భారత దేశానికి నవంబర్ 26న రాజ్యాంగ రచన పూర్తి చేసుకొని ఆమోదించ బడిందన్నారు.రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ, తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ,సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కుమ్మరి సాగర్,ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు రొంటాల భిక్షపతి,మరాఠి అరవింద్,బొచ్చు సమ్మయ్య, చంటి సతీష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# 100 వసంతాలలో అడుగు పెలడుగుపెట్టినట్టిన ఐఐటీ చుక్కా రామయ్య

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పాలకుర్తి నవంబర్ 20/ ప్రజా జ్యోతి/**
విప్లవాలగడ్డ పాలకుర్తి గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి ప్రముఖ విద్యావేత్త, 'ఐఐటీ రామయ్య'100 వసంతాలలో అడుగు పెట్టిన సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని వారి నివాసంలో కుటుంబ సభ్యులతో కలసి చుక్కా రామయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఐఐటీ పాఠాలు నేర్పడమే కాదు, తెలంగాణ పోరులో మేధో పాఠాలు నేర్పిన దిక్సూచి ఐ ఐ టి రామయ్య అన్నారు.అక్షరం వారి ఆయుధం, నిరాడంబరత్వానికి నిలువుటద్దం, క్రమశిక్షణకు మారుపేరు. వందేళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన మన చుక్కా రామయ్య ఆరోగ్యంగా ఉండాలని ఆదేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కొనరావుపేట: నవంబర్ 20(ప్రజా జ్యోతి):**
పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా అన్నారు కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు పంపిణీ చేశారు అలాగే పల్లిమక్త గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎంఆర్ నిధుల ద్వారా మంజూరైన జిన్నా శ్రీకాంత్ 54 వేలు కుడుకల పద్మ 50 వేలు అనుపాటి లావణ్య 31 వేలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్20 :** ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. నేడు (శుక్రవారం) జరుపుకునే ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం జిల్లా మండల కేంద్రాలతో పాటు ప్రతి గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని పార్టీలకతీతంగా అన్ని సంఘాలు ఐక్యంగా జెండా ఎగరవేయాలని ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు ఈ కార్యక్రమం విజయవంతం జరిగేలా చూడాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ కోరారు ఈ కార్యక్రమం అనంతరం మండల జిల్లా అధికారులకు ప్రభుత్వంమే ప్రతిష్టాత్మకంగా ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ కార్యక్రమం అధికారికంగా జరుపాలని వినతి పత్రాలను ఇవ్వాలని తెలిపారు.

# రేగొండ చెక్పోస్టు వద్ద రెండు లారీలు ఢీ

**సహాయక చర్యల్లో గంటసేపు కష్టపడి డ్రైవర్ను కాపాడిన రేగొండ ఎస్సైలు రాజేష్,సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి**

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 20:** రేగొండ మండల కేంద్రం చెక్పోస్టు వద్ద ఈరోజు మధ్యాహ్నం రెండు లారీలు ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుమీద అకస్మాత్తుగా గొర్రెల మంద ఎదురవడంతో ముందున్న టిప్పర్ డ్రైవర్ ఎమర్జెన్సీ బ్రేక్ వేయగా,వెంటనే వెనుక వస్తున్న టిప్పర్ బలంగా ఢీకొంది.ఢీకొన్న ప్రభావంతో టిప్పర్ క్యాబిన్ పూర్తిగా నలిగి, డ్రైవర్ అందులోనే చిక్కుకుపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న రేగొండ పోలీసులు రక్షణ చర్యలు ప్రారంభించారు.**ఎస్సైలు రాజేష్, సాయి త్రిలోక్నాథ్ రెడ్డి** జేసీబీ సహాయంతో దాదాపు గంటపాటు శ్రమించి రెండు లారీలను వేరు చేసి, క్యాబిన్లో బిగుసుకుపోయినడ్రైవర్నుసురక్షితంగాబయటకుతీశారు.అనంతరం అంబులెన్స్లో సమీప ఆసుపత్రికి తరలించారు.ఈ రక్షణ



కార్యక్రమంలో కానిస్టేబుల్స్ మహేశ్,అరుణ్ కూడా పాల్గొన్నారు.ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవంను ఘనంగా నిర్వహించాలి


**పాలకుర్తి నవంబర్ 20 / ప్రజా జ్యోతి /** నేడు ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాలను ఘనంగా నిర్వహిం చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా - ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా ను ముదిరాజ్ నినాదంతో ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయాలని ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిక్కుడు రాములు., మండల కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్ ముదిరాజ్ ఉపాధ్యక్షుడు నీరటి చంద్రయ్య ముదిరాజ్ వల్మిడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నీరటి సోమయ్య ముదిరాజ్ ముదిరాజ్ మహాసభ మండల యువజన నాయకులు బాలబోయిన నరేష్ ముదిరాజ్ దర్దెపల్లి



సొసైటీ అధ్యక్షులు మోకాటి యాదగిరి ముదిరాజ్ ముదిరాజ్ మహాసభ ముఖ్యనాయకులు పంగ సైదులు ముదిరాజ్ మామిండ్ల వెంకన్న ముదిరాజ్ మామిండ్ల యాకన్న ముదిరాజ్ మామిండ్ల ఎల్లయ్య ముదిరాజ్ తరాల గోపాల్ ముదిరాజ్ మామిండ్ల ప్రవీణ్ ముదిరాజ్ గోరంతల ఎల్ల స్వామి ముదిరాజ్ దేశబోయిన ప్రశాంత్ ముదిరాజ్ దేశబోయిన యాకన్న ముదిరాజ్ రేగుల కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ని పరామర్శించిన యాదవ సంఘ నాయకులు

**చెన్నారావుపేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య యాదవ్ ఐదవ రోజు కార్యక్రమం సందర్భంగా, నియోజకవర్గ యాదవ సంఘ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన యాదవ యువత రాష్ట్ర అధ్యక్షులు, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ దాదాపు 25 ఏళ్ల క్రితమే జల్లి గ్రామ సర్పంచిగా ప్రజలకు సేవలందించిన జక్క కొమురయ్య యాదవ్ మరణం జల్లి గ్రామానికే



కాదు, బీసీ సమాజానికి, యాదవ వర్గానికీ, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు" అని అన్నారు.కొమురయ్య యాదవ్ నిజమైన రాజకీయ వారసుడిగా జక్కా అశోక్ యాదవ్ ప్రస్తుతం మండల ప్రజలకు సేవ చేస్తూ.. మాజీ ఎంపీపీగా ప్రజాదరణ పొందుతూ సేవలందిస్తున్నారు. భవిష్యత్తులో యాదవ సమాజానికి, బీసీ వర్గానికి అశోక్ యాదవ్ వంటి నాయకత్వం అత్యవసరం" అని రాజు యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సినీ నటుడు, షాన్ మూవీ హీరో బూస కుమార్ యాదవ్, నియోజకవర్గ యాదవ ముఖ్య నాయకులు బట్టు బాలకృష్ణ యాదవ్, బీసీ ప్రజా ప్రతినిధులు పిండి కుమార్ యాదవ్, నూనె సతీష్, కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం

**- ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**




**వరంగల్ సిటీ, నవంబర్ 20(ప్రజాజ్యోతి):** వాహన దారులు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమని ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ తెలిపారు. గురువారం ములుగురోడ్డు లోని వెంకటేశ్వర గార్డెన్ లో రీజోనెన్స్ విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు డ్రైవర్లు సీటు బెల్టు కచ్చితంగా ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఏసీపీ పిలుపునిచ్చారు. అనంతరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ విద్యార్థినిల రక్షణకు పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని అన్నారు. ఆకతాయిల ఆటకట్టించేందుకు షీ టీమ్స్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఆపద సమయంలో డయల్ 100 ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి అవగాహన సదస్సులో వరంగల్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, రీజోనెన్స్ కాలేజీ యాజమాన్యం సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్ననాట స్నేహితునికి ఆర్థిక చేయుత

**రూ.5 వేలు 50 కేజీల బియ్యం వితరణ**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్20:** గణపురం మండల కేంద్రానికి చెందిన చేను మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మొగిలి చిన్ననాటి స్నేహితులు 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. మొగిలి కుమార్తె సరితకు రూ.5 వేలతోపాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మొగిలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాళ్ల రంగయ్య నాగపురి శ్రీనివాస్ గౌడ్ దుర్గం రవీందర్ గౌడ్ ఎం అన్నపూర్ణ ఝాన్సీ తిరుపతిరెడ్డి రాందేవ్ కట్టంగూరి రాజగోపాల్ రెడ్డి బొడిగ సదయ్య గౌడ్ ఒల్లాల రాంబాబు గౌడ్ ల్యాదల్లా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుర్ల పరామర్శ

**పరకాల, నవంబర్ 20,(ప్రజా జ్యోతి):** నడికూడ మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్, కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్ తండ్రి మల్లయ్య మృతి చెందగాగురువారం రోజు రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి ఇంటికి వెళ్లి మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం చైర్మన్ తాళ్ళ శామ్ రాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ తాళ్ళరవి, మండల ఆరె సంఘం అధ్యక్షులు లోకటి నగేష్, తాళ్ళ పున్నం చందర్, కుమార్, సారంగపాణి, రవి, నవీన్, మీనయ్య0 తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**- వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు - రసవత్తరంగా కొనసాగిన పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**





**వెంకటపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడటంతో పాటు మనుషుల్లో స్నేహవాన్ని పెంపొందిస్తాయని ములుగు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశానుసారం గురువారం వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామ శివారులో గల క్రికెట్ గ్రౌండ్ లో పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఎస్సై చల్ల రాజు నిర్వహించారు. జర్నలిస్టులను రెండు టీంలుగా విభజించడంతో పాటును పోలీస్ టీంను సైతం ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఆడించారు.ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా కొనసాగింది. ఏలాంటి ప్రాక్టీస్ లేకున్నప్పటికి జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో అద్భుత ప్రదర్శనను కనబరిచారు.నల్లగుంట శివారులో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న విషయాన్ని తెలుసుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి ఆటను వీక్షించారు.క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులను సెలెక్ట్ చేసి జిల్లాస్థాయికి ఎస్సై చల్ల రాజు ఎంపిక చేశారు.పోలీస్ వర్సెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కు నల్లగుంట,లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన యూత్ సభ్యులు తమవంతు సహాయ సహకారాలను అందజేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సై చల్ల రాజు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఉద్దేశించి మాట్లాడారు..ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో పోలీస్,ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా వెంకటాపూర్ మండల జర్నలిస్టులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని,ఈ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జర్నలిస్టులను ఎంపిక చేసి జిల్లాస్థాయిలో నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపికైన జర్నలిస్టులను త్వరలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండల జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో కనబరిచిన అద్భుత ప్రదర్శనను చూసి జిల్లా స్థాయిలో సైతం అద్భుత ప్రదర్శన కనబరచి మొదటి బహుమతి సాధించాలని ఆయన జర్నలిస్టులకు సూచించారు.ఈ క్రీడలకు సహకరించిన నల్లగుంట గ్రామస్తులతోపాటు యూత్ సభ్యులకు ఎస్సై కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజుతో పాటు జర్నలిస్టులు రామిండ్ల కృష్ణా రెడ్డి,భేతి సతీష్ యాదవ్, రంగిశెట్టి రాజేందర్,ఒద్దుల మురళి,తీగల యుగంధర్, పిల్లలమర్రి శివ,కేతిరి బిక్షపతి, గోరంట్ల విజయ్,బానోత్ యోగి,మామిడిశెట్టి ధర్మతేజ, దేశిని వినీల్,బీరెల్లి రవిరాజా, రామిడి కర్ణాకర్,బీమలాల్ నాయక్,మామిండ్ల సంపత్, తోపాటు యూత్ సభ్యులు రమేష్ నాయక్,సిద్దు,సురేష్, తిరుపతి,హరీష్,వినయ్, పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హెచ్చరిక**



**వరంగల్ సిటీ, నవంబర్ 20(ప్రజాజ్యోతి):** డివిజన్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి విద్యుత్ అధికారులను హెచ్చరించారు. గురువారం శంభునిపేట ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మట్లాడుతూ 40వ డివిజన్ లో కరెంటు మరమ్మత్తులకు సంబంధించిన పనులు సరిగ్గా నిర్వహించడం లేదన్నారు. మొక్కుబడిగా పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు సమస్యలను విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. తక్షణమే మా డివిజన్లోని సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు లేకుంటే పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సమస్యలపై ఎలక్ట్రికల్ ఏడిఈ పాలడుగు చంద్రమౌళి కి వినతి పత్రం అందజేశారు. మిల్స్ కాలనీ ఎస్సై శ్రవణ్ కుమార్ ఆందోళనకారులను ధర్నా విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, బూత్ కన్వీనర్లు మరుపల్ల గౌతం, శెట్టి మోహన్, పోలేపాక రాజన్ బాబు, గజ్జి సాంబయ్య, సాదుల రంజిత్, కళ్యాణపు వెంకటేశ్వర్లు, గుల్లపల్లి కర్ణ, సమీనా బేగం, కుండె రాజు, టం టం నరసింహ, పోలెపాక మల్లేశం, చీర రమేష్, జాటోత్ వెంకన్న, గుడిమల్ల రవి, అన్న శ్రీనివాస్, కోరే సాంబమూర్తి, సాయి, గౌడ రాము, ఆర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పంకెనలో పోలీసుల కార్టన్ సెర్చ్

**- సెబర్ క్రైమ్ పై అవగాహన**

**- నిషేధిత పదార్థాలను ప్రోత్సహించవద్దు - డి.ఎస్.పి**

**- 10 లీటర్ల గుడుంబా సీజ్**



**పలిమెల నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో డి.ఎస్.పి సూర్యనారాయణ తమ పోలీస్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా గురువారం రోజున కార్టన్ సెర్చ్ నిర్వహించారు. మండలంలోని పంకెన గ్రామంలో కార్టన్ సెర్చ్ నిర్వహించిన అనంతరం గ్రామం లోని ప్రధాన కూడలి వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యి గ్రామంలోని సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించి పనిచేయని సీసీ కెమెరాలను గ్రామస్తులు రిపేర్ చేపించుకోవాలని అదేవిధంగా కొత్త సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇటీవల ఎక్కువ గా జరుగుతున్నటువంటి సైబర్ క్రైమ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నిషేధిత వస్తువులైన గుడుంబాను, గంజాయి, గుట్కాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ ఊరి నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన తమకు సమాచారం తప్పకుండా తెలియజేయాలని తెలిపారు, కొత్తవారు ఎవరు ఊరిలోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు. ఊరిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.కార్టన్ సెర్చ్ లో భాగంగా 10 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేయడం జరిగిందని, నెంబర్ ప్లేట్ లేని 10 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సూర్యనారాయణ, సిఐ వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సైలు పవన్ కుమార్, శశాంక్, కాలేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, పలిమెల ఎస్ఐ రమేష్ , టిజిఎస్పి పార్టీ మరియు సివిల్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

**- టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అశోక్ డిమాండ్**



**రాయపర్తి, నవంబర్ 20(ప్రజాజ్యోతి):** ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాయపర్తి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు సందర్శించనైనది. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ కొండాపూర్ పాఠశాలలో జరిగిన సమావేశంలో అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు సర్వీస్ లో కొనసాగాలన్నా, ప్రమోషన్ పొందాలన్నా, టిఈటి క్వాలిఫై కావాలనడం అసమంజసమని, గతంలో నిర్వహించిన డీఎస్సీ నోటిఫికేషన్లలో సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ప్రస్తావన లేదని, 20 మరియు 30 సంవత్సరాలు సీనియర్ ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ క్వాలిఫై కావలనడం సమంజసం కాదని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ సి ఈ టి నిబంధనలను మార్చి సీనియర్ ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపీటీఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ముదురుకోల సతీష్, సీనియర్ కార్యకర్త గట్టు సౌమిత్రి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు శిశు సంక్షేమానికి అంగన్వాడీ టీచర్లు ముందుండాలి

**-తహసిల్దార్ ముప్పు కృష్ణ**




**నల్లబెల్లి/ నవంబర్ 20( ప్రజా జ్యోతి):**
గ్రామీణ ప్రాంతాల్లో శిశు ఆరోగ్యం, పోషణ, ప్రారంభిక విద్య అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలే పునాది వంటివని అధికారులు అభిప్రాయపడ్డారు. గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో అంతర్జాతీయ మానవ హక్కుల జిల్లా అధ్యక్షురాలు గద్దం సుభద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సులో తహసిల్దార్ ముప్పు కృష్ణ, నర్సంపేట సిడిపిఒ మధురిమ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ. మహిళలు. శిశు సంక్షేమానికి అంగన్వాడీ టీచర్లు ముందుండాలన్నారు.గ్రామీణ శిశు అభివృద్ధి, పోషణ, ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గర్భిణులకు సమయానుసారంగా సేవలు అందించడం, చిన్నారులకు పోషకాహారం, టీకాలు అందించడం వంటి కార్యక్రమాలను మరింత బాధ్యతతో అమలు చేయాలి అని సూచించారు.సిడిపిఒ మధురిమ మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, మహిళలపై హింస వంటి సామాజిక సమస్యల్లో అంగన్వాడీ టీచర్లు అప్రమత్తంగా ఉండాలి. సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వడంతో పాటు గ్రామస్థులలో అవగాహన కల్పించాలి. గ్రామీణ శిశు ఆరోగ్య సూచికలను పెంచడంలో టీచర్లు ముందుండాలి అని పేర్కొన్నారు.అతిథులు మాట్లాడుతూ అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతను వివరించారు. పోషకాహారం పంపిణీ, ఐసిడిఎస్ పథకాల అమలు, గర్భిణీ శిశు సంరక్షణలో టీచర్ల పాల్గొనడాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని సూచించారు.సదస్సులో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి విజయ్‌కుమార్, ఎంపీడీవో శుభనివాస్, ఎస్సైలు గోవర్ధన్, లక్ష్మారెడ్డి, ఎంఈఓ అనురాధ, ఏవో రజిత, వైద్యాధికారులు ఆచార్య, జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ టీచర్లు వెంకటలక్ష్మి.సుమలత. సునీత. సుజాత.సువర్ణ. రుక్మిణి. నిర్మల పాల్గొన్నారు.

## హమ్యా నాయక్ మామ కుటుంబ సభ్యులను పరామర్శించిన

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**-టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**రాయపర్తి నవంబర్ 20 ప్రజా జ్యోతి:**
పాలకుర్తి నియోజకవర్గం లోనితొర్రురు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమ్య నాయక్ మామ బుధవారం అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం పర్వతగిరి మండలం రోళ్లకల్ గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈసందర్భంగావారి వెంట పాలకుర్తి నియోజకవర్గ నాయకులు, రాయపర్తి మండల నాయకులు, పార్టీ శ్రేణులు, తొర్రురు మండల, పట్టణ, నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలి**

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి):**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీ అధికారులతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక సంస్థలకు ఎన్నికలు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున దానికి అనుగుణంగా మండలాల వారిగా పూర్తి షెడ్యూల్‌ను సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతలు, సిబ్బంది కేటాయింపు తదితర అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అన్నం పరబ్రహ్మ స్వరూపం అమావాస్య అన్నదానం మహా గొప్పది

**శ్రీ మహాదేవ స్వామి ఆలయ కమిటీ -చైర్మన్ కూరెల్ల పెద్ద ఉపేందర్ గుప్తా**



**రఘునాథపల్లి. నవంబర్ 20( ప్రజాజ్యోతి):**
అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం అన్నిటికంటే గొప్పదని. అమావాస్య అన్నదానం మహా గొప్పదని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ రేణుక దంపతులు అన్నారు. గురువారం అమావాస్య పురస్కరించుకొని రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు రామచంద్రం వారి భార్య బచ్చు లీలావతి జ్ఞాపకార్థం వారి కుమారులు కూతుర్లు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ పూజారి పిండిపోలుశ్రీనివాస్ శర్మ మహాశివునికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ గుప్తా తో మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు ప్రతి నెల అమావాస్య నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాతలు సాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆలయాన్ని అభివృద్ధి కొరకు అందరూ పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి. బచ్చు రామచంద్రం,వేణు, మురళి కూతుర్లు, లింగయ్య,బచ్చు శ్రీను, మల్కాపురం చంద్రమౌళి గౌడ, రవీందర్ రెడ్డి,మంతెన ఉప్పలయ్య, గ్రామ ప్రముఖులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఓఎఫ్ ఆర్ భూముల్లోని మట్టి తరలింపులో వాస్తవం లేదు

**తుడుం దెబ్బ రాష్ట్రకార్యదర్శి గొంది నాగేశ్వర్ రావు**



**ఖానాపురం/ నవంబర్ 20 ( ప్రజా జ్యోతి):**
ఖానాపురం మండలం మంగళావారిపేట పరిసర ప్రాంతంలోని గిరిజన రైతులు తమ భూమిని యంత్రాల సహాయంతో చదును చేసుకుంటున్న క్రమంలో ఆర్ ఓఎఫ్ ఆర్ భూముల్లో మట్టి తరలిస్తున్నారని చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని తుడుం దెబ్బ రాష్ట్రకార్యదర్శి గొంది నాగేశ్వర్ రావు , రైతులు భూక్య యాకమ్మ , మూడు రాములు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళావారిపేట పరిసర ప్రాంతంలో గత 60 ఏళ్ళుగా జాగీర్దార్ భూమిగా ఉన్న భూములను ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద ఈప్రాంత పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇటీవల తమ భూములను సాగుకు అనుకూలంగా యంత్రాల సహాయంతో చదును చేస్తున్న క్రమంలో కొంత మట్టి ని మంగళావారిపేటలో ఐటీడీఏ కింద ఆదివాసీలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు పోయడం జరిగింది. ఈవిషయంలో కొంతమంది కావాలని ఫారెస్ట్ అధికారులకు తప్పుడు సమాచారం అందించినట్లు తెలిసింది. ఐనప్పటికి ఫారెస్ట్ శాఖకు ' సీ' చాలన్ చెల్లించడం జరిగింది.రైతులపట్లతప్పుడుఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఐటీడీఏ పరిదిలోని మంగళావారిపేట రైతుల సమస్యల పట్ల, ఆదివాసీ,గిరిజనరైతులఅభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు.

# చాతల్ల కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**హసన్‌పర్తి, నవంబర్-20 (ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకులు చాతల్ల వేణుగోపాల్, స్వేరోస్ ఇంటర్నేషనల్ సహ-సంయోజకులు చాతల్ల సదానందం తల్లి ఉపేంద్ర ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిన భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గురువారం పెంబర్తి గ్రామానికి చేరుకొని ఉపేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఇద్దరు నేతలు మాట్లాడుతూ స్వేరోస్ తరఫున చేపట్టిన "ఆత్మీయ పలకరింపు" కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను పొందుతుందని, మజ్జిగ%-%పండ్లతో పరామర్శించడం గొప్ప సేవ అని అభినందించారు. చాతల్ల కుటుంబానికి పార్టీ పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి హసన్‌పర్తి మండల అధ్యక్షుడు బండి రజని కుమార్, కల్వల సుదర్శన్, మంద శ్యామ్, స్వేరోస్ నాయకులు పుల్ల కిషన్, శిరీష, చింత సదానందం, శనిగరపు శ్రీనివాస్, అమ్మఒడి శ్యామల, మంద మనోజ్, తెల్లూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలల్లో బయోమెట్రిక్ తప్పనిసరి చేయాలి : ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్

**కరీంనగర్ టౌన్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు ముఖసంబంధ బయోమెట్రిక్ వలన క్రమశిక్షణ అలవడి కళాశాలకు క్రమం తప్పకుండా వస్తారని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ అన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని డిగ్రీ, పీజీ ప్రభుత్వ, ప్రైవేటు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్రటరీస్, కరస్పాండెంట్లతో, ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ విద్యార్థులకు తప్పనిసరి చేయాలని దాని అమలు కొరకు సంబంధిత అధికారులు ప్రయత్నాలు చేయాలని, విశ్వవిద్యాలయ ఆవరణలోని అన్ని కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు, బోధ నేతల సిబ్బందికి కూడా ముఖ సంబంధ బయోమెట్రిక్ అమలు చేస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ముఖసంబంధ బయోమెట్రిక్ వలన క్రమశిక్షణ అలవడి కళాశాలకు క్రమం తప్పకుండా వస్తారని తరగతులు వల్ల జ్ఞాన సముపార్జన జరిగి తద్వారా మంచి




ఉపాధి అవకాశాలు కూడా సంపాదిస్తారని అన్ని కళాశాలల్లో తప్పనిసరిగా బయోమెట్రిక్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ ఓఎస్డి టు విసి డాక్టర్ బి హరి కాంత్, విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సరసిజ పాల్గొన్నారు.

# జక్కుల చెరువు వద్ద వైభవ కాంతులతో జరిగిన కార్తీకదీపం దీపోత్సవం

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 20( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి గ్రామాల చెక్కుల చెరువు వద్ద కార్తీకదీపం ఉత్సవం గురువారం సాయంత్రము 6 గంటలకు హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వాములు జక్కుల చెరువుకు గంగా హారతి సమర్పించిన అనంతరం భక్త మండలి ఉద్దేశించి ఉపన్యాసం చేస్తూ నేటి సమాజంలో సంస్కృతిని మమ్మీ, డాడీ, ని బర్డే లో వివిధ రకాల కల్చర్ను అవలంబిస్తున్నారని సనాతన ధర్మమైన భారత సంస్కృతిని అవలంబించి ధర్మ హిందూ మతాలను పాటించాలని పిల్లలకు దైవభక్తి చింతలను యోగా క్రమశిక్షణ జ్ఞాన సంపాదన అందించాలని పెద్దలను గౌరవించే సంస్కారాన్ని నేర్పాలని ఆయన హిత బోధన చేశారు ఈ కార్యక్రమంలో కార్తీక దీపోత్సవ వైభవాన్ని ఎల్లారెడ్డిపేట, రాచర్ల బొప్పాపూర్ ,గొల్లపల్లి తిమ్మాపూర్ ,రాజన్నపేట అల్మాస్పూర్ ,నారాయణపూర్ వీర్నపల్లి మండలం గంభీరావుపేట మండలా గ్రామాల భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చారు. స్వామీజీ కార్తీక దీప కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు



అందించారు ఈ కార్యక్రమానికి వివిధ నాయకులు ప్రజలు గీతా భక్తమండలి ఉత్సవ కమిటీ నిర్వహించింది. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గస్తీ నిర్వహించారు దాదాపు 1500 నుంచి 2000 వరకు భక్తులు హాజరైనట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

# పేపదవ తరగతి పేపర్ లీకేజీ కేసు కొట్టివేసిన సందర్భంగా బిజెపి సంబరాలు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20( ప్రజా జ్యోతి):** గత బారాస ప్రభుత్వం హయాంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై పెట్టిన పదవ తరగతి పేపర్ లీకేజీ కేసు రాష్ట్ర హైకోర్టు కొట్టి వేసిన సందర్భంగా, స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద బాజాప శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాను బాధ్యతగా వాడితే అందరికి మంచిది

## నిర్లక్ష్యంగా, బాధ్యతరహిత్యంగా వాడితేనే సమస్య

## మంథని ఎస్ఐ రమేష్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి):** నవంబర్ 20:మంథని పోలీస్ స్టేషన్ పరిధి మంథని పట్టణ ప్రజలు యువత సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహిత ప్రవర్తనపై చట్టపరమైన చర్యలు తీసుకొంటాం అని ఎస్ ఐ రమేష్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా పోస్టులు, కామెంట్లు పెడుతున్నట్లు పోలీసులు దృష్టికి రావడం జరిగిందని, ఇటువంటి చర్యలు ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతి, భద్రతలకు ప్రమాదకరమని శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం కలదు అని ఎస్ఐ తెలిపారు. ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే సమాచారం నిజమా కాదా అని ధృవీకరించకుండా పంచుకోవడం, ఇతరులను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు కారణమయ్యే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అందరూ సోషల్ మీడియాను బాధ్యతగా ఉపయోగించాలని, ఏవైనా ప్రేరేపించే పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాంతి, సహనం పాటిస్తూ ఒకరికొకరు గౌరవ విస్తూ ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ ఐ రమేష్ స్పష్టం చేశారు.




# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్

## -నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలింపు

## -వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):** సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పిట్ల శ్రీకాంత్ అనే వ్యక్తి కార్( టీఎస్ 07 హెచ్ జె 6969) కు తేదీ 19.11.2025 రోజున మధ్యాహ్నం సమయంలో ఇల్లంతకుంట నుండి సిరిసిల్ల వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ సైడ్ ఎవ్వలేదని కారును కొంత దూరం వెళ్లిన తర్వాత తిప్పుకొని వచ్చి ఆర్టీసీ బస్సుకు కారును అడ్డుగా నిలిపి బస్సు డ్రైవర్ బాలరాజును దుర్భాషలాడి బస్సు డ్రైవింగ్ క్యాబిన్లోకి వచ్చి డ్రైవర్ అయిన కల్లూరి బాలరాజును కొట్టి, బస్ అద్దాన్ని పగలగొట్టడానికి రాయితో విసరగా అద్దం పగిలి రోడ్డుకు పక్కన కూర్చున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన సండి వజ్రవ్వ మోకాలిపై గాయం తగిలింది. ఘటనను ప్రశ్నించిన ఓబులాపూర్ గ్రామానికి చెందిన ప్రయాణికురాలు బత్తుల రాజవ్వతో కూడా నిందితుడు వాగ్వాదానికి దిగాడు. మొత్తం ఘటనను బస్సు కండక్టర్ తన మొబైల్ ఫోన్‌లో వీడియోగా రికార్డు చేయగా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిందితుడు నిన్నటి నుండి పరారీలో ఉండగా, దాడికి గురైన డ్రైవర్ బాలరాజు ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో నిన్నటి రోజున కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఇల్లంతకుంట ఎస్.ఐ అశోక్ ఆధ్వర్యంలో మూడు టీమ్ లు ఏర్పాడి సాంకేతికత ఆధారంగా ఈరోజు సాయంత్రం రహీంఖాన్ పేట గ్రామ శివాలో నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీ గురించి రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.

